# నే ఉంటున్నది ఈ ఇంట్లోనేనా ?

కాంతి కిరణాలు చిమ్మబడ్డాయి.

నే ఉంటున్నది ఈ ఇంట్లోనేనా ?

చీకటి సాలెగూళ్ళలా వేలాడుతున్న ఈ ఇంట్లోనేనా?

కిటికీ చువ్వలు..ప్చ్. కాలం తినేసింది. గాలి తినేసింది. నీరు తాగేసింది.

నే ఉంటున్నది ఈ ఇంట్లోనేనా ?ఉన్నఫళాన ఇల్లు ఖాళీ చేయాల్సిన

అవసరమేమొచ్చింది?

ఆలోచనలు గట్టిరబ్బరులా సాగకుండా నిలిచిపోతున్నాయా?

మాటలు మంచులా గొంతుకండరాలను ఒరుసుకొని ధగ్గు ధగ్గున

రాలి పడుతున్నాయా?

ఇంతకీ నే ఉంటున్నది ఈ ఇంట్లోనేనా ?

ఇదేమిటి ? విరిగిన ఈజీఛెయిర్. అలోచనలు..పడుకొని ఉంటాయి..

కదిలించకూడదు. విరిగినా, సరే దీర్ఘాలోచనలో అలోచనలు పడుకొని

ఉంటాయి.

ఈ వెలగని టేబుల్లాంపు..ఈ తిరగని ఫాను..సరిగా పడని కిటికీ

తలుపు..

నే ఉంటున్నది ఈ ఇంట్లోనేనా ?

ఈ ఫానుకు.. రాత్రులు చీరల్లా చుట్టుకొన్నాయి

ఈ లాంపుకు.. ఎవరివో జతలకళ్ళు అతుక్కున్నాయి

ఈ కిటికీ రెక్కకు నిడుపాటి నిట్టూర్పులు కొట్టుకున్నాయి.

తలుపుకు గొళ్ళెం లేదా ? అసలు తలుపెక్కడ? ఈ నల్లని

తలుపులు..

ఎప్పుడూ మూసుకొనే ఉంటాయి. చల్లగాలి ..వేడిగాలి వేడుకొన్నాసరే..

కొద్దిగా వెళ్ళనిస్తాయంతే..

అసలు నే ఉంటున్నది ఈ ఇంట్లోనేనా ? ఆశ్చర్యంగా.. అరవంలా ఉందే !

23.10.90